శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వర్షాలు సమృద్ధిగా పడాలని శ్రీలలితా రుద్ర హోమం



**సంగం అక్టోబర్ 30 ప్రభాతవార్త** శ్రీరాజరాజేశ్వరిదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిదిలో అమ్మవారికి స్వామి వారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని స్వామి,అమ్మవార్ల వద్ద ప్రత్యేకంగా హోమం చేస్తున్నటు రాజరాజేశ్వరానందస్వామి తెలిపారు.వర్షాలు సమృద్ధిగా పడితేనే ప్రాణకోటి మొత్తం సంతోషంగా ఉంటుందని అన్నారు.శ్రీలలితా రుద్రమహోయజ్ఞంలో ప్రజలందరు పాల్గోని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని స్వామి పిలుపునిచ్చారు. అమ్మవారి సన్నిధిలో శ్రీచక్ర పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హోమం అనంతరం పూర్ణాహుతి చేశారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## ఆస్తి కోసం వేదిస్తే చర్యలు తప్పవు



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఉన్న ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. ఈ స్పందన కార్యక్రమంలో 104 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. నిరాశ్రయులైన వృద్ధ తల్లిదండ్రులను ఆస్తి కోసం వేదించడం, నిర్లక్ష్యం చేసే పిల్లలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబ్ కన్సల్టెన్సీ ద్వారా సాఫ్ట్‌వేర్ కంపెనీలలో, ఇతర శాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు కట్టి మోసం పోవద్దని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై భార్యాపిల్లలను వేదించడం వంటి మహిళా సంబంధిత సమస్యలపై తక్షణమే స్పందించి పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాలు చక్కదిద్దేలా చూడాలని తెలిపారు. స్నేహపూర్వకంగా పరిచయం, ప్రేమ పేరుతో తీసుకున్న వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తామని మహిళలను బెదిరిస్తున్న వెంటనే ఫిర్యాదు చేయాలని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నమోదు కాబడిన దొంగతనం, చీటింగ్, మిస్సింగ్, కిడ్నాప్, రోడ్డు ప్రమాదాల కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ ఫైల్ చేయాలి. నిందితులకు కఠిన శిక్షలు పడాలి. అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. భూ, ఆస్తి, రెవెన్యూ వంటి సున్నిత అంశాలలో న్యాయపరమైన సలహాలు పొంది శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని సిబ్బందికి తెలిపారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో వృద్ధ తల్లిదండ్రులు వేదింపులు, భర్త/అత్తారింటి వేదింపులు, ఉద్యోగాల పేరిట మోసం, దొంగతనం, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదుల స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, (క్రైమ్స్)ప్రసాద్, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, డీటీసీ డీఎస్పీ, ఏఆర్, డీఎస్పీ, ఎస్బీ సీఐ రామకృష్ణారెడ్డి, పీఆర్ఓ వెంకటేశ్వరరావు, వెల్ఫేర్ ఆర్ఐ, కంప్లైంట్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**కలువాయి అక్టోబర్ 30 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు.... మంగళవాయిద్యాలు....వేదమంత్రోచ్చరణ నడుమ శ్రీపెనుశిల లక్ష్మీనరింహుని కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీకలువాయమ్మ తల్లి సన్నిధిలో సోమవారం ధర్మప్రచార వారోత్సవాలలో భాగంగా పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం పెంచలకోన దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రీవారి ప్రచార రథంలో దేవేరులకు గ్రామంలో ఇంటింటి వద్ద పూజలు నిర్వహించారు.సాయింత్రం నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో ఆదిలక్ష్మీ,చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను వేడుకగా నెలకొల్పి కల్యాణ మహోత్సవం నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గోని కన్నుల పండుగగా తిలకించి పరవశించారు. వేద పండితులు కళ్యాణం నిర్వహిస్తు కళ్యాణం యొక్క విశిష్టతను భక్తులకు విశీదికరించారు. అదే విధంగా పురాణా ప్రవచనాలు ,అన్నమాచార్య కీర్తనలు,ఆలాపన చేశారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్యస్వామి,పెంచలయ్యస్వామి మాట్లాడుతు సనాతన హిందు ధర్మ పరిరక్షణ కోసం మహోన్నతమైన హిందూదర్మాన్ని భక్తులలో మరింతగా వ్యాపించడం కోసం ఆలయ సంస్కృతిని ప్రజలందరికి తెలియజేయడం కోసం ఆలయాలను కేంద్రంగా చేసుకొని దేవాదాయశాఖ అంకితభావంతో ధర్మ ప్రచారాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా మాసోత్సవాలను వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమాలను వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి సహకారంతో కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డిలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.గ్రామంలో జరిగిన ఈకార్యక్రమానికి జడ్పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, దేవస్దానం మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి,సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి,దేవస్దానం ప్రధానర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి,అర్చకులు శశిస్వామి, వినోద్‌స్వామి, పురోహితులు నాగరాజుస్వామి, వేదపండితులు, సాయి ,మల్లిస్వామి,సిబ్బంది వెంకటసుబ్బయ్య,కళ్యాణ్ తదతరులు పాల్గోన్నారు.

## పురంధరేశ్వరి పై అనుచిత వాఖ్యలు తగదు



**చేజర్ల,అక్టోబర్30,ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధరేశ్వరి పై రాజ్యసభ్యుడు ఎంపి విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరుజిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో సోమవారం జరిగిన బిజెపి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం విక్రయాల్లో అక్రమాలు జరగడంలేదని నిరూపించే ధైర్యం వైకాపా నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం చేస్తామనే హామీ ఏమైందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం విక్రయాల్లో పలు అవకతవకలు అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. మద్యం విక్రయాల్లో డిజిటల్ విధానం పెట్టకుండా నగదు తీసుకోవడం దేనికి సంకేతమన్నారు. జిల్లాలో ఇసుక, మట్టిలను వైకాపా నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు .ప్రధానమంత్రి నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల బిజెపి నాయకులకు , కార్యకర్తలకు జిల్లా నాయకత్వం అన్నివిధాల సపోర్ట్‌గా ఉంటుందన్నారు. మండల నూతన అధ్యక్షుడిగా గుండాల విజయభాస్కర్‌రెడ్డి ని ఎంపిక చేయడం, నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, రాజేష్ జిల్లా ఉపాధ్యక్షులు నలుబోలు నర్సింహులు, బత్తల కృష్ణయ్య, సీనియర్ నాయకులు కుంకు బాలయ్య నాయుడు, వరికూటి ప్రేమ్‌చంద్, జగ్గారెడ్డి భద్రయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగంలో వర్షం... రైతులలో హర్షం

**సంగం అక్టోబర్ 30 ప్రభాతవార్త** సంగం మండలంలో సోమవారం వర్షం కురువడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదటి కారుకు సిద్ధమౌతున్న రైతులలో ఆశలు చిగురించాయి. అక్టోబర్ నెల చివరి వారంలో కార్తి వానలు పడడంతో రైతులు,ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈవర్షాలు సమృద్ధిగా పడి చెరువులన్ని నిండాలని రైతులు భగవంతుడ్ని ప్రార్దిస్తున్నారు.ఏదిఏమైనప్పటికి సోమవారం కురిసిన వర్షాలు రైతులలో ఆనందాన్ని నింపియాని అన్నారు.

# అర్జీలను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్,అక్టోబర్30,ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ,డీఆర్ఓ లవన్నతో కలిసి కలెక్టర్ జగనన్నకి చెబుదాం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. నిర్ధేశిత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్‌డిఏ,మెప్మా,హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, నాగరాజు,సర్వే రికార్డులు ఏడి హనుమాన్ ప్రసాద్,డీఈవో గంగాభవాని, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్,బీసీ వెల్ఫేర్,సోషల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య,రమేష్ పాల్గొన్నారు.

**త్వరలో ఐఏబి సమావేశం**

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రైతుల అభ్యర్ధన మేరకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవడానికి త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ రైతులకు తెలిపారు.సోమవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పంటపొలాలకు సాగునీరు అందించాలని రైతుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.ఈ మేరకు స్పందించిన కలెక్టర్ తాగునీటి అవసరాలు, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సాగునీటి సలహా మండలి సముచిత నిర్ణయం తీసుకుంటుందని రైతులకు చెప్పారు.జలాశయాలలో నీరు తక్కువగా ఉన్నందున తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రస్తుతం సోమశిల,కండలేరు జలశయాల్లో నీటి నిల్వను అంచనా వేసుకుని తాగునీటికి,సాగునీటికి ఏ మేరకు విడుదల చేయాలో తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఒక సమగ్ర నివేదిక తయారు చేసి సాగునీటి సలహా మండలి ముందు ఉంచాలని ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్‌కు కలెక్టర్ ఆదేశించారు.ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్ మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులతో చర్చించి వీలైనంత త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేస్తామని,అంతవరకు రైతులు నారుమడులు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 30, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి ఎన్‌సీఓఆర్‌డీ(నార్కొటిక్స్ కోఆర్డినేషన్ మీటింగ్) కమిటీ సమన్వయ సమావేశాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, నిషేధిత మత్తుపదార్థాల అమ్మకం, నిల్వ, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు వివరించారు. నిఘా వ్యవస్థను పటిష్టం చేసే మత్తుపదార్థాల క్రయ విక్రయ కేంద్రాలపై పోలీసులు, సెబ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గంజాయి పంటల అక్రమ సాగుపై వ్యవసాయం, అటవీ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ, సముద్ర మార్గాల ద్వారా గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు ఆయా విభాగాల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లగేజ్, పార్సిల్‌ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. మాదక ద్రవ్యాలు రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. డార్క్ స్పాట్స్‌ను గుర్తింపు, శివారు ప్రాంతాలు ఆయా ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. తదుపరి అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి మాట్లాడుతూ గంజాయి విక్రయ, అక్రమ రవాణాను చేధించి కేసుల నమోదు, ముద్దాయిల అరెస్టు, స్వాధీనం చేసుకున్న వివరాలు, అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను పీపీటీ ద్వారా వివరించారు. జిల్లా వ్యాప్తంగా కూడలి ప్రాంతాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు, స్కూల్స్, కళాశాలలో 183 డ్రగ్ అబ్యూజ్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, గత నెలలో 34 విద్యా సంస్థలలో సుమారు 5300 మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎన్‌సీఓఆర్‌డీ కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారి వారి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి, డీఎంహెచ్ఓ పెంచలయ్య, జిల్లా ఎస్సీ వెల్ఫేర్, డీఈఓ, టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, కందుకూరు సబ్ కలెక్టర్, జేడీ అగ్రికల్చర్, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్, ఆర్‌డీఓ, కేపీ పోర్ట్ సీఈఓ, ఇంటలిజెన్స్ అధికారులు, జిల్లా సెబ్ అధికారులు, సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ జగనన్ననే సిఎం చేద్దాం: వేమిరెడ్డి



**వింజమూరు,అక్టోబర్30,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోదపా వైఎస్‌ఆర్‌సిపిని అఖండ మెజార్టీని గెలిపించుకొని జగనన్న ను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వింజమూరులో సోమవారం జరిగిన సామాజికసాధికార యాత్ర అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దక్షిణకోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్‌రావ్, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుండి బంగ్లాసెంటర్ వరకు అశేష జనవాహిన మధ్య పాదయాత్ర చేస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీగా వచ్చారు. ముందుగా వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాగీరు వనంలో విలేకర్ల సమావేశంలో ఎంపి విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ ఎంపిగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలన్నారు. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపి విజయఢంకా మ్రోగించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ మంచిని మంచిగా కాక చెడుగా చూపడమే పచ్చ మీడియా లక్ష్యమన్నారు. గతంలో టిడిపి హయాంలో చంద్రబాబు చేసిన తప్పులను ఏనాడైనా పచ్చమీడియా చూపినా పాపాన పోలేదన్నారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను మీడియా సోదరులు కూడా గమనించాలన్నారు .చంద్రబాబు 18కేసుల్లో స్టేలు తెచ్చుకొని తిరిగాడని చివరికి బాబు చేసిన తప్పులను న్యాయస్థానం గుర్తించి జైలుకు పంపారన్నారు. ఎట్టిపరిస్థితుల్లో చంద్రబాబు బయటకు రాడన్నారు. రాష్ట్రంలో తెదేపా నేతలు బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చి రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా జైలుకుపంపారనడం తెదేపా నేతలకు తగదన్నారు. నందమూరి తారక రామారావును వెన్నుపోటు పొడిచి ఆయన మరణానికి కారణమయ్యాడన్నారు. పురంధరేశ్వరి బిజెపికి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉందా లేక టిడిపికి నాయకురాలిగా ఉందా అన్న విషయాన్ని ప్రజలు చెప్పాలన్నారు. డిప్యూటీ స్పీకర్ అంజాద్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీదామస్తాన్‌రావ్ మాట్లాడుతూ బిసిలకు అగ్ర తాంబూలం వైసిపి ప్రభుత్వం ద్వారా జరిగిందని అంతకుమునుపు ఎన్నడూ బిసిల పట్ల ఇంత చొరవ చూపలేదన్నారు. టిడిపి బిసిల ఓటు బ్యాంక్‌కోసం ఆరాటపడిందే తప్ప ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. నేడు వైసిపి బిసిలకు సముచిత స్థానం కల్పించి వారికి ఉన్నత పదవులను అప్పగించిందన్నారు. బిసిలంతా వైసిపివెంట నడుస్తారన్నారు. రాజగోపాల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని కులాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ఆయా సామాజిక వర్గాల్లో అసమానతలు తొలగిపోవాలనే ఉద్దేశంతో పాలన అందిస్తున్నాడన్నారు. అంబేద్కర్ ఆశించిన విధంగా ప్రజలవద్దకు పాలన, సంక్షేమ పథకాలను తీసుకెళుతున్నారన్నారు. జిల్లాలో వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గానికి జగనన్న అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీటవేశారన్నారు. జడ్పీటిసి సభ్యులు గణపంబాలకృష్ణారెడ్డి, కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, సొసైటీచైర్మెన్ మలిరెడ్డి విజయ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, సర్పంచ్‌నల్లగొండ్ల సృజన, మాజీ కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, యువజన నాయకులు గణపంరమేష్‌రెడ్డి, మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, రైతు సాధికారిత రాష్ట్ర కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

**జగనన్నతో నే సామాజిక సాధికారత – మేయర్**

రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అధిక జనాభ కలిగిన సామాజిక వర్గానికి సామాజిక సాధికారత కల్పిస్తున్నారని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నా బిసి, నామైనార్టీ, నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ బేధాలు లేకుండా అన్ని కులాల ఆరాధ్య నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని జగనన్న పాలనను, సంక్షేమ పథకాలను పొందుతున్నా మన్నారు. రాష్ట్రంలో దాదాపు బిసి, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ లే 80శాతం ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలకు జగనన్న పెద్ద పీఠ వేస్తున్నారని , ప్రతిపక్షాలు ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారనిదుయ్యబట్టారు.

## వర్షాకాలపు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్30,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలకసంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.అందుకున్న సమస్యలకు నిర్ధిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.అనంతరం అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలపు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని పారుదల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.నగరవ్యాప్తంగా మంచినీటి సరఫరా,పార్కుల నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన సిబిఎస్ఈ క్లస్టర్-7 అథ్లెటిక్స్ పోటీలు



**ముత్తుకూరు,అక్టోబర్30,ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టు ఆదాని స్కూల్లో 2023-2024 సంవత్సరానికి గాను సిబిఎస్ఈ క్లస్టర్స్-7 అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.ఈ నెల 26వ తేదీన మొదలైన ఈ పోటీలు 29వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది.సోమవారం స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల విజేతలకు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ నాగులు రోజులపాటు నిర్వహించిన ఈ అథ్లెటిక్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 79పాఠశాలలు నుంచి 800మందికి పైగా విద్యార్థులు వారి కోచ్‌లతో పాల్గొన్నారని తెలిపారు. విజేతలకు వారి బహుమతులతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.

## ఇరిగేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త** జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నార సంవత్సరాలలో ఇరిగేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. కనిగిరి రిజర్వాయర్ వద్ద శివలింగానికి పూజలు చేసి అనంతరం రిజర్వాయర్ నీటిమట్టం పరిశీలించిన ఆయన మాట్లాడుతు నాలుగున్నార సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క కాలువ అయినా పూడిక తీయించారా అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న మేజర్,మైనర్ చెరువుల అభివృద్ధి విస్మరించారని ఆయన ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వాటర్ మేనేజిమెంట్ మిస్‌మ్యానేజిమెంట్ చేశారని అన్నారు.గతంలో చంద్రబాబునాయుడు హయాంలో నీటి సంఘం ఎన్నికలు నిర్వహించి కాలువలన్ని పూడిక తీయించి రైతులకు పుష్కలంగా నీరు అందించారని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం వర్షాలకు ముందు చెరువులకు సంబందించిన రెగ్యులేటర్లన్ని సరిచేసేవారని జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత బటన్ నొక్కడం తప్ప మరొకటి చేయలేదని విమర్శించారు.రాష్ట్రంలో అన్నింటికన్నా కీలకైనది ఇరిగేషన్ వ్యవస్ద దానిని విస్మరించి రైతులను అన్నివిధాలా ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు.కోవూరు డెల్టాకు జిల్లాలో మొదటి హక్కు వుంది అటువంటి రైతాంగానికి కూడా ప్రస్తుతం సాగునీరు ప్రశ్నార్ధకం అయిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కనిగిరి రిజర్వాయర్‌కట్ట మొత్తం దట్టమైన ముళ్లపొదలతో పెద్దపెద్ద వేర్లు కట్టలోకి వెళ్లి కట్ట మనుగడే ప్రశ్నార్ధకం అయిందని పరిశీలించారు.ఈస్టనల్ చానల్‌లో పెద్దఎత్తున లీకేజిలు జరుగుతుంటే గడ్డిపెట్టి లీకేజిలు నిలుపుదల చేయాలని చూడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఒక్కసారి వైసిపి నాయకులు కనిగిరి రిజర్వాయర్ కట్ట పరిస్దితి చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. డెల్టా రైతాంగానికి మొదటి కారు విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా,దొడ్ల కోదండరామిరెడ్డి,తాళ్ల నరసింహస్వామి, బండ్లకొండయ్య, వల్లూరు శ్రీనివాసులు,ఇందుకూరుపేట నాయకులు వీరేంద్రచౌదరి, కోవూరు నియోజకవర్గం నాయకులు మల్లారెడ్డి,కొడవలూరు నాయకులు మదన్‌మోహన్,అమరేంద్రరెడ్డి,దుగ్గిశెట్టి హరినాద్, మీరావళి,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## అవినీతి ప్రభుత్వ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త** అవినీతికి పాల్పడుతూ అక్రమ సర్వే రిపోర్ట్‌లు ఇస్తున్న మైపాడు గ్రామానికి చెందిన సర్వేయర్ తుమ్మల విజయ్‌కుమార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట సీపీఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ సుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో సర్వేయర్ తుమ్మల విజయ్‌కుమార్ సొంత గ్రామమైన మైపాడులో పనిచేస్తూ అనేక అక్రమాలకు పాల్పడడంతో అనేక ఫిర్యాదులు తమకు అందాయని, సదరు సర్వేయర్ కొద్ది కాలంగా నెల్లూరులోని వేరే ప్రాంతానికి బదిలీ అయినా కూడా ఇప్పటికీ మైపాడులో అక్రమంగా విధులు నిర్వహిస్తూ తప్పుడు సర్వే రిపోర్టులు ఇస్తూ పలు దొంగ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి తప్పుడు సర్వే రిపోర్టు ఇస్తున్న సదరు సర్వేయర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ మండల అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసులురెడ్డి, సీపీఎం నేతలు పాల్గొన్నారు.

## దళిత గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకాన్ని అమలుచేయాలి



**నెల్లూరు అర్బన్,అక్టోబర్30,ప్రభాతవార్త** దళిత గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ భూమిలో అక్రమంగా 1000ఎకరాల్లో గ్రావెల్ ఎత్తిన మహేష్‌నాయుడును అరెస్టు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు.సోమవారం నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు.నెల్లూరు జిల్లాలోని కావాలి డివిజన్లో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయి.విస్తారంగా ఉన్న ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేద దళిత గిరిజనులకు గతంలో రాజశేఖర్ రెడ్డి 5వ విడత భూ పంపిణీకి సిద్ధంగా పెట్టిన వెయ్యి ఎకరాల భూముల్లో అక్రమంగా మహేష్ నాయుడు గ్రావెల్ ఎత్తి కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సత్యవతమ్మ,జెడ్డా వాసు,పెంచలయ్య,మద్దెల లలితమ్మ,గోళ్ళ విజయమ్మ,చౌటూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ముస్లిం మైనార్టీ నేతల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**నెల్లూరు అర్బన్,అక్టోబర్30,ప్రభాతవార్త** వందలాదిమంది ముస్లిం,మైనార్టీ విద్యార్థులు చదువుకునే నెల్లూరు ఆటోనగర్ ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మాణం పట్ల నెల్లూరు ఎంపీతో పాటు అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని వెంటనే నిధులు మంజూరు చేసి దానిని పూర్తి చేయాలని అఖిలపక్ష ముస్లిం మైనార్టీ నేతల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం అధికారపార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల కాదని ఆదాయాల ప్రభాకర్‌రెడ్డిని విమర్శించారు.ప్రజా సమస్యలు కాదని ఆయన తన అనుచరులకు కమిషన్లు వచ్చే పనులు పైన ప్రధానంగా దృష్టి సారించారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఆదాయాల ప్రభాకర్‌రెడ్డి ప్రతి విషయంలో ఆదాయాలు చూసే వ్యక్తి కాబట్టే ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మాణం పట్ల అడుగడుగున నిర్లక్ష్యం ఇస్తున్నారని ఆరోపించారు.బహుశా ముస్లిం మైనారిటీల గురుకుల పాఠశాలలో ఆదాయం రాదు కాబట్టి,బారాషహీద్ దర్గాలో ఆదాయం లేదు కాబట్టి ఈ పనులు పూర్తిగా నిలిచిపోయిన కానీ నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇంచార్జి కనీసం చలనం లేకుండా ఉన్నారన్నారు.తన అనుచరులు బాగా లబ్ధి పొందే రోడ్లు డ్రైనేజీ పనులపై ఆయన దృష్టి సారిచడం తప్ప మైనార్టీలకు సంబంధించిన పనులపై దృష్టి సారించడంలేదన్నారు.వైసీపీ ముస్లింల పక్షపాతి అని చెప్పుకుంటూ కేవలం ఓటర్లకు మాత్రమే పక్షపాతం చూపిస్తూ అభివృద్ధి సంక్షేమంలో మాత్రం మొండి చేయి చూపిస్తుందని విమర్శించారు.ఇకనైనా ఆదాల ప్రభాకర్‌రెడ్డి యుద్ధ ప్రాతిపతకన గురుకు పాఠశాల,బారాషహీద్ దర్గా అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలి.లేకుంటే అఖిలపక్షలు కలిసి అందరూ పెద్దఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు సాబీర్‌ఖాన్,సిరాజ్,షబ్బీర్ మౌలానా,అజీజ్,రసూల్,రియాజ్,సత్తార్,జాఫర్‌ఖాన్,రహమత్ మున్నా,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## 3న "వర్చూసా బ్లోజమ్ సిటీ"లో వినాయక విగ్రహ ప్రతిష్ట



**నెల్లూరు,అక్టోబరు30 ప్రభాతవార్త-విద్య** నవంబరు 3న తమ సంస్థ ఆధ్వర్యంలో కాకుపల్లిలో ఏర్పాటుచేసి వర్చూసా బ్లోజబ్ సిటీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసి వినాయకుని ఆలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని వర్చూసా లైఫ్‌స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి వాయుగుండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక రామూర్తినగర్ లోని సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినాయక విగ్రహ ప్రతిష్టలో భాగంగా మూడురోజుల పాటూ ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా నవంబరు 1వ తేదీ ఉదయం 9 గంటలకు విష్వేశ్వర పూజతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, అదే రోజు మద్యాహ్నం 3 గంటలనుండి గ్రామోత్సవాన్ని నిర వ్హించనున్నామన్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేయనున్నామన్నారు. రెండవ తేదీ ఉదయం 8 గంటలనుండిగవ్యాప్తం, లక్షణోర్ధారాణా క్షీరాధివాసం, త్రిశూలపూజ, కైలాస మండపారాధన, నవగ్రహ పండపారాధన, ఆదివాస హోమం,శాంతి హోమం, పరివార హోమాలను నిర్వహిచనునా న్మమని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు పురాణ పఠనం,దుర్గాహోమం, అంగహోమం, వరసిద్ది వినాయక మూలమంత్ర హోమం , తీర్ధ ప్రసాదాల వినియోగం చేయనునా న్మమని పేర్కొన్నారు. 3వతేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు విష్వేశ్వరపూజ, పుణ్యాహవాచన, గవ్యానం, గర్తపూజా, రత్నన్యాసం, నతూన విగ్రహారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన వితరణ చేపట్టనునా న్మమని తెలిపారు. ప్రధానాచార్యులు బ్రహ్మశ్రీ శ్రృ నూతనలపాటి సుబ్బయ్యశాస్త్రి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పా టుచేసి ఆలయంలో శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారు, విమాన శిఖరం, మషికవాహనం, బలిపీఠం, దక్షినా మూర్తి , వెంకటేశ్వరస్వామి, బ్రహ్మమూర్తి, జంట నాగేంద్రసామ్మఉలు , కోష్ట దేవతలు, తదితర వాటిని సుం ధరంగా నిర్మిచంటం జరిగిందన్నారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష



**కంభాలపల్లి(రాపూరు),అక్టోబరు30ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు రాపూరు మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కంభాలపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమంలో ఆయన పాల్గోని వైద్య పరిక్షలను నిర్వహించుకున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వైద్యులే ప్రజల ఇంటి వద్దకు వెల్లి వైద్య పరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నిపుణులైన వైద్యులు ప్రజలకు వైద్య పరిక్షలను నిర్వహించిఅవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కమ్మ,యంపీటీసి కె.శివరావమ్మ,యంపీడీఓ అప్పాజీ, యంఇఓ 2 జిలానీ భాషా, వెపినాపి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ప్రమీలా రాజకుమారీ,డాక్టర్ వి.వి. ధర్మేంద్ర, నాయకులు ఎలిమినేటి రమణా రెడ్డి, ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి, పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణా రెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గోన్నారు.

## ఘనంగా జీన్ హెన్రీ వర్ధంతి



**నెల్లూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** రెడ్‌క్రాస్‌ని స్థాపించిన జీన్ హెన్రీ డ్యూనంట్ వర్ధంతి సందర్భంగా నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థలోని సమావేశం మందిరంలో డ్యూనంట్ చిత్రపటానికి రెడ్‌క్రాస్ కోశాధికారి పి సురేష్‌కుమార్‌జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ వర్ధంతిని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీన్ 1859 జూన్ 24న వ్యాపార నిమిత్తం లావర్ది నగరానికి వెళ్తున్న సమయంలో ఫ్రాన్స్, ఆస్ట్రియాల మధ్య జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన సైనికులకు ప్రధమ చికిత్స లేక బాధపడుతున్న వారికి సంరక్షణ లేకపోవడాన్ని గమనించి ఆందోళనకు గురై స్థానిక జనాభా సహాయంతో వారికి సహాయ సహకారాలు అందించాడన్నారు. ఆ అనుభవాలను గుర్తుండి జెనీవాకు తిరిగివచ్చిన తరువాత ఐదుమంది సభ్యులతో కూడిన రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీగా అవతరించే స్థాపించాడన్నారు. ఆనాడు ఆయన చేసిన సేవలకుగాను 1901 సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతి, తదనంతరం 1917, 1944, 1963 అవార్డుల్లో రెడ్‌క్రాస్ నాలుగుసార్లు స్థానం సంపాదించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యుడు, రెడ్‌క్రాస్ జిల్లాశాఖ, రక్తనిధి, స్పాస్టిక్ సెంటర్, మోర్గ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాధికార యాత్రతో వైసీపీలో నూతన ఉత్తేజం



**దుత్తలూరు,అక్టోబర్30,ప్రభాతవార్త** సామాజిక సాధికార బస్సు యాత్రతో ఉదయగిరి నియోజకవర్గ వైకాపా శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది.దుత్తలూరు మండలంలో ఉదయగిరి ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రులు నారయణస్వామి.అమిజద్‌భాషా,రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి,రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,బీదా మస్తాన్‌రావు,నెల్లూరు నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్,నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్‌లకు అశేష జనవాహనిలో పూలవర్షం కురిపిస్తూ తప్పెట్లు,బాణాసంచా మోతతో గజమాలలతోఘనస్వాగతం పలికారు.ఈ యాత్ర మండలంలో విజయవంతం కావడంతో వైకాపా శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నారు.2024లో ఉదయగిరి ఎమ్మెల్యేగామేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయం తధ్యమని మెజారిటీ వేలల్లో ఉంటుందంటూ సంభాషించుకోవడం పార్టీ కార్యకర్తలకు అంతుచిక్కని ఆనందాన్ని కల్గిస్తుంది.మండలంలో పార్టీ శ్రేణులందరినీ ఏకం చేయడంలో దొంతిరెడ్డి సోధరులు తమ రాజకీయ చైతన్యాన్ని చాటుకుని పార్టీ గెలపుకు నాంధి పలికారు.ఈ యాత్ర వైకాపా రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చర్చించుకోవాడం విశేషం.

## రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు హెన్రీ డ్యూనాంట్‌కు ఘన నివాళి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు హెన్రీడ్యూనాంట్ 123వ వర్ధంతి వేడుకలు సోమవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడారు. సర్ హెన్రీడ్యూనాంట్ ఉత్తర ఇటలీలోని సాలెఫెరోనో అనే ప్రాంతంలో జరిగిన యుద్ధ బాధితులకు, సైనికులకు సేవలందించారన్నారు. ఆ స్ఫూర్తితో సాల్ఫెరెనో జ్ఞాపకాలను అనే పుస్తకం వెలువరించారన్నారు.ఐదుగురు స్నేహితులతో రెడ్‌క్రాస్ ఉద్యమానికి నాంది పలికారన్నారు. 1901 సంవత్సరంలో నోబుల్ శాంతి బహుమతిని పొందారన్నారు. ప్రస్తుతం 192 దేశాలలో రెడ్‌క్రాస్ సొసైటీలు వివిధ యుద్ధ, విపత్తు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సేవలందిస్తున్నాయని తెలిపారు. 1910 సంవత్సరంలో డ్యూనాంట్ మరణించారన్నారు. వారిని స్మరించుకోవడం జరిగిందన్నారు. రెడ్‌క్రాస్ మూల సిద్ధాంతాలకు అందరం అంకితం కావాలన్నారు. ఆదివారం రాత్రి కొత్తవలస వద్ద జరిగిన రైలు ప్రమాద బాధితులకు సకాలంలో సేవలందించిన విజయనగరం, విశాఖపట్నం జిల్లాల రెడ్‌క్రాస్ బృందాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారపరెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎ.జె.మల్లేశ్వరరావు, గంధం రేవతి, విజయేశ్వరి, పద్మావతి, శేషమ్మ, మాధురి, బి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూహక్కును భక్షిస్తున్న జగనన్న శాశ్వత సర్వే కార్యక్రమం



**నెల్లూరుఅర్బన్ అక్టోబరు30 ప్రభాతవార్త** నిజమైన భూహకు ౖ దారుల హక్కును జగనన్న శాశ్వ త సర్వే కార్యక్రమం కాలరా స్తు న్నారని, ఈ సర్వే నిర్వహణలో అనేక లోటుపాట్లు ఉన్నాయని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్‌ఆరో పించారు.ఈ మేరకు వితని పత్రాన్ని ఆయన జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ కు అంద జేశారు.ఈ సందర్భంగా గునుకుల విలేకరులతో మాట్లాడుతు భూములు రిసర్వే చేసేప్పుడు భూ యజమానులు కానీ, తాశీల్ధార్‌లు కానీ, లేకుండా కేవలం డ్రోన్స్‌ను గాల్లో ఎగురవేసి రీ సర్వేలు జరుగటం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. విషయ పరిజ్ఞానం లేని వ్యక్తుల చేత 100 సంవత్సరాలు ముందు ఉన్న డైక్లాట్ ఆధారంగా భూములను పరిశీలించటం ద్వారా అనేక ప్రాంతాలు, భూములు అడవులుగా, ప్రభుత్వ బూములుగా రికార్టుల్లో చూపబడుతున్నాయన్నారు. పొలాలు సర్వే చేసే సమయంలో పక్కహక్కు దారులు లేకపోవటం వలన అనేక నూతన సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని పేర్కొన్నారు.ఏదైనా ప్రాంతంలో రీసర్వే జరిగేప్పుడు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సర్వేలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యలు జిల్లా ఉన్నతాధికారులు తక్షణం పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏర్పడే జనసేన ప్రభుత్వంలో తామే పరిష్కరించుకోవాల్సి వస్తుందన్నారు. మీభూమి, మీహకు ౖల పధకం పూర్తిగా విపలం చెందిందని, నిజమైన లబ్దిదారులకు ఇది ఎవిధమైన సహాయ సహకాలు ఇవ్వటం లేదని, కేవలం ప్రభుత్వ పెద్దలు భూములు కాజేసేందుకు ఈ సర్వే అక్కరకు వస్తుందన్న అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయన్నారు. వెంటనేఈ సర్వేను పారదర్శకంగా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, కాపు సంక్షేమసేన నాయకులు సుధామాదవ్, షాజహాన్, హేమ చంద్ర, మౌనేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అవినీతి, అరాచక పాలనను సాగనంపుదాం



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో వైసిపి అవినీతి, అరాచక పాలనను సాగనంపుదామని జనసేన పార్టీ నేతలు యం.వి.సిద్దు, తోట వెంకట శేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కావలి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో 'జనంలోకి జనసేన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్నారు. అవినీతి, అరాచకాలకు అడ్డులేదన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపిని ఓడిద్దాం, ప్రజాప్రభుత్వాన్ని స్థాపిద్దామని తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అవినీతి మీద వున్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. కావలి మున్సిపాల్టీ అభివృద్ధికి ఆమడదూరంలో వుందన్నారు.ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, వీధి దీపాలు, తాగేందుకు నీళ్లు లేక ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈత కాయ ఇచ్చి తాటి కాయ వసూలు చేస్తున్న జగన్‌రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి జనసేనకు సంబంధం లేదన్నారు. దాడి చేసిన వారికి జనసేనలో సభ్యత్వం వుందని ఎమ్మెల్యే నిరూపించలేకపోతే రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్ని అబద్దాలే చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేశాడన్నారు. ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన రౌడీమూకలు కావలిలో ఏ పార్టీ జెండా కింద వున్నారో ప్రజలందరికి తెలుసునన్నారు. దాడి చేసింది అధికార పార్టీకి చెందిన వారేనని పబ్లిక్‌గా చెప్పుకుంటున్నారన్నారు.నాలుగున్నరేళ్లుగా కావలి ప్రజల్ని ఈ ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడన్నారు. ఆయనను నమ్మే పరిస్థితులలో జనం లేరన్నారు. నాలుగున్నరేళ్లుగా దళితులపై, మహిళలపై, విలేకర్లపై దాడులు జరుగుతుంటే ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదన్నారు. దాడి చేసిన వారిని ఆయన వెంట తిప్పుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే పిచ్చిపిచ్చిగా మాట్లాడు తు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన బోగోలు మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి చంటి, విద్యార్థి నాయకులు విజయ్, మనోజ్, చిన్నా, విష్ణు, సాయి,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిక్కవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**మర్రిపాడు,అక్టోబర్30,ప్రభాతవార్త** : మండలంలోని పల్లవోలు సచివాలయ పరిధిలోని తిక్కవరంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ పరిమి నాగమణి, వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, డాక్టర్ గోపినాథ్, కంటి వైద్యనిపుణులు డాక్టర్ చంద్రా సుబ్రహ్మణ్యం, ఇఓపిఆర్‌డి మస్తాన్‌ఖాన్, స్థానిక వైసిపి నాయకులు చంద్రా నారాయణస్వామి, గంగినేని రవీంద్రబాబు, పొంగూరు సుధాకర్, సర్పంచ్ బిల్లుపాటి రమాదేవి, పరిశీలకులు సోమశిల వైసిపి నాయకులు వెంకటరమణ, వైసిపి నాయకులు ఎస్.కె.మౌలాలి, చెవుల శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు బోయపాటి నాగేశ్వరరావ్, షేక్ గౌస్‌బాషా, పంచాయతీ కార్యదర్శి మహేష్, స్పెషలిస్ట్ డాక్టర్లు , మండలంలోని పిహెచ్‌సి సూపర్‌వైజర్స్, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, స్థానిక సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 411మంది కి వైద్యపరిక్షలు నిర్వహించారు.

## ఫ్లైవోవర్ వంతెన నిర్మాణానికి శరవేగంగా సర్వే పనులు



**బిట్రగుంట, అక్టోబరు 30 ప్రభాతవార్త** విజయ వాడ రైల్వే డివిజన్ పరిధిలోని బోగోలు ఎల్‌సి గేటు 144 స్థానంలో ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణానికి శరవేగంగా సర్వే పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి చేసిన తర్వాత ఈ ఏడాది డిసెంబరు నాటికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నట్లు రైల్వే అధికార వర్గాల ద్వారా సమాచారం అందింది. ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణానికి మూడు అనువైన మార్గాలను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## గూండాలు, రౌడీల్ని పెంచిపోషిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** పదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రౌడీయిజాన్ని అంతమొందిస్తానని ఇప్పుడు ప్రకటించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుందని జనసేన పార్టీ కావలి నేతలు వ్యాఖ్యానించారు. గూండాల్ని, రౌడీల్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పెంచి పోషి స్తున్నారన్నారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి రిషికేష్, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధాకర్‌లు ఎమ్మెల్యే వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడిలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నేతలపై ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నిందలు వేయడం దారుణమన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై కూడా సంస్కారం లేకుండా ఓయ్ అంటూ మాట్లాడటం సరైంది కాదన్నారు. గూండాయిజం, రౌడీయిజం చేసే వారు మీ పార్టీలో నీ వెనుకే వున్నారన్నారు. ప్రతాప్‌రెడ్డి స్క్రీన్ మీద చూపించిన శివారెడ్డి అనే అతను వైసిపిలో జగన్మోహన్‌రెడ్డి కోసం పనిచేస్తున్నానని తన ఫేస్‌బుక్ ఐడిలో పెట్టుకున్నాడన్నారు. ఆయనను మా పార్టీకి అంటగట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. డ్రైవర్ దాడి కేసులో నిందితుల ఫోటోలు వదిలేసి సంబంధం లేని కొందరు ఫోటోలు చూపించడం పద్ధతి కాదన్నారు. గతంలో కావలి ఆర్టీసీ బస్టాండ్‌లో కందుకూరు బస్ డ్రైవర్‌ని కొట్టిన మీ పార్టీ వ్యక్తి హనీఫ్ మీ దగ్గరే పనిచేస్తున్నాడన్నారు. ఆ రోజు అతనిపై కేసు లేకుండా రాజీ చేసింది మీరు కాదా అని వారు ప్రశ్నించారు. కావలి మార్కెట్ వీధిలో దళిత మహిళపై దాడి చేసిన వ్యక్తి మీకు ఫ్లెక్సీలు వేసి మీ పార్టీలోనే వున్నాడన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోల్ బంకులో దాడి చేసిన వ్యక్తులు వైసిపి పార్టీలోనే వున్నారన్నారు. గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా వ్యక్తులంతా నీ చుట్టే వున్నారన్నారు. ప్రశాంతమైన కావలిని పులివెందుల్లా మార్చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి దక్కిందన్నారు. టిడిపి మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లపై దాడి చేయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఆఖరకు మీ కారును కూడా రౌడీ మూక గుద్దారని చెప్పుకోవడం మీ పతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పదేళ్లుగా కావలిలో ఎమ్మెల్యేగా వున్నా రౌడీయిజాన్ని అణిచివేయాల్సింది పోయి ప్రోత్సహించారన్నారు. ఈ పాపం ఊడుకినే పోదన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్ధంగా వున్నాన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ గౌరవాధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, నాగార్జున, శ్రీను, వెంకీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ప్రభుత్వ భూములను, సొమ్మును దోచుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** ప్రభుత్వ భూములను, ప్రభుత్వ సొమ్మును దోచుకున్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఓ 420 అని తాను కాదని సిద్ధాంతం కలిగిన పార్టీలో పనిచేస్తున్న నాయకుడునని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే ప్రతాప్ లాగా మూడు పార్టీలు మారలేదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీకి 50 కోట్లకు అమ్ముడుపోతే ఆనాడు ఆయన పక్కన వున్న మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆపింది వాస్తవం కాదా ప్రశ్నించారు. భరత్‌పై ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం పత్రికా కార్యాలయాలకు ప్రకటన విడుదల చేశారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడి కేసులో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి బిజెపి, టిడిపి, జనసేనలపై ఆరోపణలు చేస్తూ తనను 420 అంటూ బాధ్యతారాహిత్యంగా, అసభ్యకరంగా మాట్లాడటం జరిగిందన్నారు. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌లో స్క్రీన్‌లో చూపించిన వారు ఈ నేరంలో కొందరు లేరన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన మెగా ఫ్యామిలీపైనే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేను ఎప్పుడు టిడిపికి అమ్ముడుపోలేదన్నారు. తాను చిన్ననాటి నుంచి ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం కలిగిన బిజెపిలోనే పనిచేస్తు న్నానన్నారు. ప్రజారాజ్యం నుంచి వైఎస్‌ఆర్‌సిపి పార్టీలు మారింది ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. టిడిపితో బేరాలు కుదుర్చుకున్న వ్యక్తి కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. తమది ప్రాంతీయ పార్టీ కాదని ప్రతి మూడు సంవత్సరాలకు అధ్యక్షుల్ని ఎన్నుకుంటారని అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతిపరుడో కాదో కావలి ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఆయన పాలన అంతా దోచుకోవడం, దాచుకోవడమేనని విమర్శించారు. ఆయన నివసిస్తున్న ఇంటి స్థలంలో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలం వుందన్నారు. రౌడీయిజం చేసే వ్యక్తులు, గ్రావెల్ మాఫియా ఎమ్మెల్యే ప్రతాప్ దగ్గరే వున్నారన్నారు. ఆయన నీతులు చెప్పడం సరికాదన్నారు. ఈ ఎమ్మెల్యే అవినీతి మొత్తం సియం జగన్మోహన్‌రెడ్డికి తెలుసునన్నారు. మన్నెమాల సుకుమార్‌రెడ్డిని అడ్డంపెట్టుకుని వందలాది కోట్ల రూపాయలు దోచుకొని అది ఎక్కడ బయటపడతాయోనని సుకుమార్‌రెడ్డిని బయటకు పంపడం వాస్త వం కాదా అని భరత్ ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో కావలి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అం దుకు రంగం సిద్ధం చేస్తున్నారని భరత్ హెచ్చరించారు.

## ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం



**సైదాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ లబ్దిదారులకు బుక్‌లెట్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి పేదవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీని వాసులు, మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమ దుగు శ్రీనివాసరాజు, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కరరావు, గ్రామ సర్పంచ్ సర్వేపల్లి పెంచలయ్య, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, నాయకులు నందిమండలం అభిరాజ్, కమలపూడి సుబ్బారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మండల వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చాలో పదాధికారుల ఎంపిక



**నెల్లూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా కమిటీలో ఆరుమంది ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, ఆరుమంది కార్యదర్శులు, ఒక కోశాధికారి, ఒక సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లను పార్టీ బలోపేతానికి పనిచేసేందుకు నియమించినట్లు బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి, మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డికి ఎంపిక చేసిన వారి పేర్ల జాబితాను అందచేశారు. వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శులు యర్రబోలు రాజేష్, కె బుజ్జిరెడ్డి, ఎన్‌కె యశ్వంత్‌సింగ్‌లు ఉన్నారు.

## మంత్రులకు ఘన స్వాగతం



**వరికుంటపాడు, అక్టోబర్30, ప్రభాతవార్త:** సామాజిక సాదికార బస్సు యాత్రకు వచ్చిన రాష్ట్ర మంత్రులు తిప్పే నారాయణస్వామి, అంజాద్‌బాష, మరియు రీజినల్ కోఆర్డినేటర్, విజయసాయిరెడ్డి, జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నగర ఎం.ఎల్.ఎ ఆనిల్‌కుమార్ యాదవ్, నెల్లూరు నగరమోయర్ పోట్లూరి స్రవంతి జయవర్ధన్‌లకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో మాజి ఎ.ఎం.సి చైర్మన్ షేక్ ఆలిఅహమద్, దుత్తలూరు మండల పార్టీ కన్వీనర్ దొంతురెడ్డి వాసుదేవారెడ్డి, వరికుంటపాడు మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆద్వర్యంలో గజమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజరాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. అలాగే వరికుంటపాడు మండలంనుండి మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్ ఆలీ అహమద్ నేతృత్వంలో వందలాది వాహనాలతో వేలాదిమందితో తరలివచ్చి సామాజిక సాదికార బస్సు యాత్రను విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో జయసింహారెడ్డి, జిలానిబాష, మాగంటి శ్రీనివాసులు, బొద్దు వెంకటేశ్వరరెడ్డి, దాసరి ఎర్రవోబయ్య, పోలుబోయిన మల్లికార్జున, ఎ వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం



**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సోమవారం కోవూరులోని 5వ సచివాలయ పరిధిలో ముగిశాయి. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత నెల రోజులుగా కోవూరు ఎంపీడీవో శ్రీహరి, ఇతర అన్ని శాఖల అధికారులు ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యులు, ఇతర విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లు కూడా ప్రజలకు విశిష్టమైన సేవలు అందించారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రధానంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్య ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీమరి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, వైద్యులు అనూష, చండీప్రియ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికలను శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జుబేర్, వైస్ సర్పంచ్ మైనుద్దీన్, వైసీపీ నాయకులు భాస్కర్, అంకయ్య, బాలాజీ, గురుప్రసాద్, బుజ్జమ్మ, పద్మమ్మ, తదితరులు ఉన్నారు.

## బస్సు యాత్రకు తరలిన నేతలు,కార్యకర్తలు



**జలదంకి, అక్టోబర్30, ప్రభాతవార్త:** వై.సి.పి చేపట్టిన సామాజిక సాదికార బస్సు యాత్రకు జలదంకి మండలం నుంచి సోమవారం బారీగ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్ళారు. పార్టీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, జలదంకి సొసైటి అధ్యక్షుడు కేతిరెడ్డి రవిరెడ్డిల నేతృత్వంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నేతలు ఎస్.వి శేషారెడ్డి, కోర్సి పాటి రామిరెడ్డి, గుమ్మిడి రమేష్ తదితరు నేతలు పలు వాహనాలలో బారీగ తరలారు. మండలంలోని గ్రామాలనుంచి ఆయా పంచాయతీల నేతలు జన సమీకరణచేసి పార్టీ కండువాలు ధరించి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి జిందాబాద్ వంటి నినాదాలు చేస్తూ కోలాహలంగ బయలుదేరారు. ఈసందర్భంగ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## గుంటూరుకు చెందిన జహంగీర్‌కు టెండర్ ఖరారు




**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరు మండలం శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీలో సోమవారం ఇనమడుగు గ్రామంలో ఉన్న సొసైటీ పాత బిల్డింగ్‌కు సంబంధించి దంతులు, కిటికీలు తలుపులు తొలగించేందుకు సొసైటీ టెండర్లు ఆహ్వానించింది. ఈ టెండర్లలో గుంటూరు, నెల్లూరు, సైదాపురం నుంచి 14 మంది టెండర్లు దాఖలా వేశారు. వేసిన టెండర్లను టెండర్‌దారుల సమక్షంలోనే ఎస్‌డీఎల్‌సీవో ఎంవీ సుభాషిణి సీల్ తీశారు. వేసిన 14 టెండర్లలో గుంటూరుకు చెందిన ఎస్‌కే జహంగీర్ 2,50,900 రూపాయలు అధిక మొత్తంతో టెండర్ దాఖలా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అధిక మొత్తంలో టెండర్ వేసిన జహంగీర్‌కు సొసైటీ ఈ భవనానికి సంబంధించిన కిటికీలు , తలుపులు, దంతులు తొలగించేందుకు వర్క్ ఆర్డర్ ఇస్తూ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, సహకార బ్యాంక్ సూపర్‌వైజర్ స్వప్న, సొసైటీ సీఈవో కె. గోవర్ధన్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్దలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని ఎన్ఎస్ఆర్ కాలనీలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఆమె మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకాన్ని వండే సమయంలో పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకునేలా ఏజెన్సీలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతోనూ, ఉపాధ్యాయులతోనూ పలు విషయాలను ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పొలాల్లో ఉన్న స్టాటర్లు చోరీ

**సైదాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త** మండల పరిధిలోని వేములచేడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పాతాళ్లపల్లి గ్రామంలో కైవల్యనది సమీపంలోని పొలాల్లో బోర్లు దగ్గర ఉన్న పది స్టార్టర్లను వాటికి సంబంధించిన వైర్లను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని పాతాళ్లపల్లి రైతులు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు.

CHANGE OF NAME
I, Kolla Harish, S/o. Kolla Mallikarjuna, holder of Indian Passport No.Z3122331, Permanent resident of 1-22, Thurupu Veedhi, Gattupalli, SPSR Nellore, A.P 524223, India and presently residing at Belfasterstr. 27 13349, Berlin (Mitte), Germany do hereby change my name from K Harish to KOLLA HARISH vide affidavit Dated: 27/10/2023, sworn before notary V Lakshmi Narayana Reddy.

## సీహెచ్‌లో సదరం క్యాంప్



**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో సోమ వారం సదరం ప్రత్యేక క్యాంపును నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రవి బాబు, ఫిజియోథెరపిస్ట్ కిషోర్ తదితరుల పర్యవేక్షణలో ఈ క్యాంపుకు వచ్చిన రోగులను నిశితంగా పరిశీలించారు. సోమవారం నిర్వ హించిన ఈ సదరం క్యాంపుకు 22 మంది రోగులు హాజరయ్యారు.

## సంపూర్ణ పోషణ ఆహారాన్ని తప్పక తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఐసీడీఎస్‌కు సంబందించిన స్టాల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహారాన్ని స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. దీనిని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు పరిశీలించారు. ప్రభుత్వం గర్భవతులకు, బాలింతలకు ప్రత్యేకంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తుందని, వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి



కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరమైన విషయాల్లో పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి మురళీరెడ్డి, ఖాజారంతుల్లా కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి టి. సాయిప్రసాద్‌రెడ్డి, సమన్వయకర్తలు ఎం. వెంకటేశ్వర్లు, వి. చైతన్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యావిధానంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ ప్రత్యేకంగా తయారు చేసిన ఆర్టికల్‌ను ఆవిష్కరించారు.

## వర్షంలో సైతం కొనసాగిన హమాలీల నిరసన



**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్‌లో హమాలీ కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమం సోమవారం వర్షంలో సైతం కొనసాగింది. వీరికి భవన నిర్మాణ కార్మిక సంఘం తమ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు పి. సూర్యనారాయణ మాట్లాడుతూ గత 5 రోజులుగా కార్మికులు తమ ఆందోళనను తెలుపుతుంటే యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించకపోతే త్వరలో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి కె. శ్రీనివాసులు, లారీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సీఐటీయూ నేతలు శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకీ సేవ



**కోవూరు, అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి విశ్వనాథ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీ సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ పాలిటెక్నిక్‌లో ఎక్తా దివాస్




**బొజ్జనపల్లి(రాపూరు), అక్టోబరు30 ప్రభాతవార్త** శ్రీ వెంకటేశ్వర పశువైద్య పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం రాష్ట్రీయ ఎక్తా దివాస్ కార్యక్రమం ప్రిన్స్‌పాల్‌డాక్టర్ డి. ఇందిర ఆధ్యక్షతన నిర్వహించారు. నవంబర్ 31న సర్దార్ వల్లాబాయి పటేల్ జన్మదినం సందర్భంగాదేశాన్ని ప్రతి ఒక్కరు సమైక్యంగా వుంచి, దేశం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని, అందరిని కలుపుకుంటూవుండాలని దేశ ప్రగతికి దేశ వున్నతికి కృషి చేయాలని విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ డి. ఇందిర, ఆధ్యాపకులు డాక్టర్ శ్రీహరి, సిబ్బంది విశాలి, చంద్రశేఖర్, రమణ్య, శివ తదితరులున్నారు.

## సంక్షేమంతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే



**బిట్రగుంట, అక్టోబరు 30 ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం చెన్నారాయునిపాళెంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఇప్పటి వరకు జరిగిన వైద్య శిబిరాలలో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఈ శిబిరాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ఆయన పేర్కొంటూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో అభివృద్ధి గురించి ఆయన ప్రస్తావించారు. శిబిరంలో ప్రజల ఆరోగ్యంపై ఆరా తీయడంతో పాటు ఐసిడిఎస్ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు యాదవ్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, గ్రామ సర్పంచ్ గిరిబాబు, మేకల శ్రీనివాసులు, పవన్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.
త్వరలో బియంఆర్‌తో కలిసి సిఆర్‌పాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం... మండలంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 15 పంచాయతీలలో పూర్తయిందని సిఆర్‌పాళెం పంచాయతీలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావుతో కలిసి నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 15 పంచాయతీల పరిధిలో గల సచివాలయాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కింద ఒక్కో సచివాలయానికి 20 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.
నేడు నాగులవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష... మండలంలోని నాగులవరం సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## నూర్‌భాషాల సింహగర్జన విజయవంతం

**నెల్లూరు టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త** గుంటూరులో నిర్వహించిన దూదేకుల నూర్ భాషాల, సింహగర్జన విజయవంతమైందని దూదేకులు నూర్ భాషా ముస్లిం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ తెలిపారు. నెల్లూరులోని జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నూరుభాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.పీర్ మహ్మద్ అధ్యక్షతన జరిగిన సింహగర్జన సభకు నెల్లూరు నుండి పెద్ద ఎత్తున సుమారు రెండు వేల మంది నూర్‌భాషాలు తరలివెళ్లారని అన్నారు. ఈసింహ గర్జనకు జనసేకరణకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామీణ ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున నూర్ భాషాలు హాజరు కావడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన నూర్‌భాషా ప్రతినిధులకు, నూరుభాషా సోదర, సోదరీమణులకు, నెల్లూరు జిల్లా కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజులలో అన్ని జిల్లాలలో జిల్లా వారీగా దూదేకుల సభలను నిర్వహించాలనే ఉద్దేశంతో దూదేకుల తరపున అన్ని పార్టీలు చట్ట సభలలో తమకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాంతాలలో సుమారు 25 వేల మంది అత్యధికంగా నూరుభాషా కమ్యూనిటీ వాళ్ళు ఉన్నారని, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తమకు రాజకీయంగా ప్రాముఖ్యత కల్పించే పార్టీకి మద్దతు ఇస్తామన్నారు. చిలకలూరిపేట అసెంబ్లీ స్థానాన్ని దూదేకుల కులానికి చెందిన జాన్ సైదాకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగ బాలికకు వినికిడి పరికరం పంపిణీ చేసిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్30, ప్రభాతవార్త** వినికిడిలోపంతో ఉన్న బాలికకు వినికిడి పరికరం కావాలని జగనన్నకు చెబుదాంలో వినతిపత్రం ఇవ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ స్పందించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంగం ఎస్టీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు బండి పూజిత బుచ్చిరెడ్డిపాలెంలోని ప్రగతి చారిటీస్‌లో రెండోతరగతి చదువుతుందని, వినికిడి లోపంతో ఇబ్బంది పడుతుందని, వినికిడి పరికరం అందించాలని ఆమె తల్లి నాగలక్ష్మీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా వినికిడి పరికరం అందించారు. కలెక్టర్ వెంట దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి అక్బర్‌అలీ ఉన్నారు. ఈ సందర్భంగా స్పందించి తమ బిడ్డకు తక్షణమే వినికిడి పరికరం అందజేసిన జిల్లా కలెక్టర్, అధికారులకు ఆమె తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## గీతాంజలి పిజీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్



**నెల్లూరు, అక్టోబరు30 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక పార్థసారధినగర్‌లోని గీతాంజలి పిజీ కళాశాలలో సోమవారం ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వెంగళరెడ్డి మాట్లాడుతు విద్యార్థులు పిజీ చదువుకునే సమయంలోనే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా తర్ఫీదు పొందాలన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులందరికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విద్యను అందించటం జరుగుతుందన్నారు. ప్రాంగణ ఎంపికలను నిర్వహించిన విద్యార్థులకు ఉద్యోగాలు అందిచేందుకు ప్రత్యేకంగా తాము సిఆర్‌టి టీమ్ ను ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ టీమ్ ద్వారా క్రమం తప్పకుండా ప్రాంగణ ఎంపికలను నిర్వహించామని ఇప్పటికే అనేకమంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించటంలో సఫలీకృతులం అయ్యామని పేర్కొన్నారు. అలాగే విద్యార్ల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ఇటీవల విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన ఎంబిఏ, ఎంసిఏ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అన్నీ గ్రూపుల్లో ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్లుగా నిలువటం తమకెంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.కొండలరావు, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్‌తేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను ఆదుకునేందుకు ఎల్లవేళలా ముందుంటుంది



**నెల్లూరు అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ కార్యకర్తను ఆదుకునేందుకు పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 4వ డివిజను, 137వ బూత్ బిఎల్ఏ, టిడిపి కార్యకర్త మావిళ్ళ శ్రీనివాసులు తల్లి మరణవార్త విన్న నారాయణ, శ్రీనివాసులురెడ్డిలు అక్కడకు చేరుకుని శ్రీనివాసులని పరామర్శించారు. నీకు అండగా మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. యానాదమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసులు కుటుంబానికి టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని నారాయణ భరోసా ఇచ్చారు.

## ఆర్టీసీ డ్రైవర్ దాడికి, మాకు ఎటువంటి సంబంధం లేదు




**కావలి రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త** ఆర్టీసీ డ్రైవర్ రామ్‌సింగ్‌పై కావలిలో జరిగిన దాడికి, మా కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి గుర్రంకొండకు, దేవరకొండకు తేడా కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ దుయ్యబట్టారు. కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. ఇటీవల ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్‌ని పరామర్శించపోవడం దారుణమన్నారు. సాక్షాత్తు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మీడియా సమక్షంలో నిందితుల వివరాలు తెలియజేసినా కూడా గుర్రంకొండ అరుణ్‌కుమార్ ఒక పెద్ద రౌడీ అని ఆయనపై అనేక కేసులు వున్నాయని ఆయన పసుపులేటి అనుచరుడని ఇదంతా చేయిస్తున్నాడని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు. అసలు గుర్రంకొండకు, దేవరకొండకు తేడా తెలియని నువ్వ ఏ విధంగా ఎమ్మెల్యే అయ్యావని ప్రశ్నించారు. రౌడీ మూకలు నాపై వచ్చారని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటన్నారు. నిన్ను నువ్వు కాపాడుకోలేని వాడివి నియోజకవర్గ ప్రజలను ఏమి కాపాడుతావన్నారు. నీకు సిగ్గుశరం వుందా అని ప్రశ్నించారు. ఇక నాలుగు నెలలే సమయం వుందని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని తరమివేయడానికి సిద్ధంగా వున్నారన్నారు. ఎస్టీ కులానికి సంబంధించిన వాళ్లు తప్పు చేస్తే ఎస్టీ కులం అందరిది తప్పు కాదని అదే విధంగా రెడ్డి కులస్తులు తప్పు చేస్తే రెడ్డి కులస్తులందరిది తప్పు కాదని ముందు తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పినవి అన్ని నిజం అని ప్రజాకోర్టులో నిరూపించాలని, నిరూపించకపోతే రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. గతంలో ఒక ఆకు రౌడీకి భయపడిన స్థాయి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిది అన్నారు. కోట్లాది మంది అభిమానులు వుండి ప్రజా మద్దతు తున్న పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి నీది కాదన్నారు. నారా లోకేష్‌ని పప్పు అని అంటున్నావని ఆయన తాత, ఆయన తండ్రి గొప్ప ముఖ్యమంత్రులని అలాంటి వ్యక్తులపై మాట్లాడేటప్పుడు నీ స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నీలాగ వల్గర్‌గా మాట్లాడటం మాకు చేతగాక కాదని మాకు సంస్కారం అడ్డువస్తుందని హెచ్చరించారు. ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు పక్కదారి పట్టించడానికి మా మీద, మా నాయకుల మీద లేనిపోని అబండాలు వేస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, గుర్రంకొండ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థులను అభినందించిన కమిషనర్



నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్30, ప్రభాతవార్త జాతీయస్థాయి 37వ స్కై మార్షల్ ఆర్ట్స్ పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైన 16మంది విద్యార్థులను నెల్లూరునగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అభినందించారు. కార్యాలయ ప్రాంగణంలో విద్యార్థులను కమిషనర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన నుండి స్థానిక ఏ.సి.సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో విద్యార్థులంతా శిక్షణ పొందారని, గోవాలో నవంబర్6 నుండి 8వ తేదీ వరకు జరిగే 37వ జాతీయ స్కై మార్షల్ పోటీలకు రాష్ట్రం నుండి 16మంది క్రీడాకారులు ఎంపికయ్యారని వెల్లడించారు. మార్షల్ ఆర్ట్స్ పోటీలలో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి క్రీడల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సంధ్యరాణి, శమిత, వెంకటలక్ష్మీ, చాందిని, సత్య శ్రీదేవి, కామేశ్వరి, కుసుమశ్రీ, అబిదా సుల్తానా, ప్రవీణ్, జిలన్‌భాషా, నీలాంజిని ప్రసాద్, మహమ్మద్ ఆఫన్, గోపి, రాము, జయంత్, మహమ్మద్ ముషాహిద్, శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ స్కైమార్షల్ ఆర్ట్స్ చైర్మన్ ఇస్మాయిల్, రాష్ట్ర ముఖ్యకార్యదర్శి ఇబ్రహీం పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో కావలి శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల ప్రభంజనం



కావలి రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త విక్రమ సింహపురి యూనివర్శిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ ఫలితాలలో కావలి పట్టణంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ చైతన్య కళాశాలలో సోమవారం విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. సెమిస్టర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ మార్కులు, పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి టాపర్స్‌గా నిలిచారన్నారు. నాల్గవ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ (యంఎస్‌సిఎస్)లో జె.దీపక్ 9.80, ఎస్.కె.షరీనా 9.80, అమూల్య 9.78 పాయింట్లతో పట్టణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. బిఎస్సీ (బిసిసిఏ) విభాగంలో ఎస్.మనుగ్న 9.58, జె.మనోజ్ఞ 9.54 పాయింట్లు దక్కించుకున్నారన్నారు. బిసిఏ విభాగంలో టి.జ్ఞానాలహరి 8.66, పి.భాను 8.64 పాయింట్లు, బికాం విభాగంలో పి.ప్రమీల 9.19, యు.కవిత 9.16 పాయింట్లు, బిఏ విభాగంలో యం.శోభారాణి 8.91, వై.బ్లెస్సీ 8.77 పాయింట్లు సాధించారన్నారు. 2వ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్‌సి(యంఎస్‌సిఎస్) విభాగంలో పి.పావని 9.85, అక్షయ 9.66, కావ్య 9.38 పాయింట్లతో పట్టణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారన్నారు. బిఎస్సీ(యంపిసిఎస్) విభాగంలో పి.సుష్మ 9.06, సి.హెచ్.అపర్ణ 8.85 పాయింట్లు సాధించారని తెలిపారు. బికాం విభాగంలో ఎస్.ధనశ్రీ హిమజ 9.78 పాయింట్లతో యూనివర్శిటీ స్థాయి రాంక్, పట్టణ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. ఎస్.కె.ఆయేషా 8.94 పాయింట్లు సాధించిందన్నారు. బిసిఏ విభాగంలో కె.స్నేహలత 9.39, డి.జయకీర్తన 9.22 పాయింట్లు, బిఏ విభాగంలో సి.హెచ్.శ్రావణి 8.12, జి.విక్రమ్ 7.87 పాయింట్లు సాధించారన్నారు. తమ కళాశాలలో ఎప్పటికప్పుడు సాంకేతికపరమైన అంశాలను విశదీకరిస్తూ నిరంతరం వాటిని పర్యవేక్షిస్తూ ఉత్తమ బోధన చేయడం వల్ల ఇంతటి ఘన విజయాలను సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం అత్యుత్తమైన మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి.జానకిరాం, వి.కృష్ణంరాజు, ఎన్.మధు, ఎస్.వెంకయ్య, పి.వి.ఎస్. ప్రసాద్, ప్రిన్సిపాల్స్ పి.వి.రావు, రవికాంత్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో సామాజిక సాధికార యాత్ర విజయవంతం



**ఉదయగిరి, అక్టోబర్30, ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు దగ్గరయ్యే క్రమంలో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర నెల్లూరు జిల్లాలో మొదటిసారిగా ఉదయగిరి నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయ కర్త, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మొదలైంది. వింజమూరు నుండి మొదలైన ఈ బస్సు యాత్ర ఉదయగిరిలో సాయంత్రం 5గంటల ప్రాంతంలో చేరుకుంది. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న మహానేత వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు అక్కడ నుండి పాదయాత్రగా బయటుదేరి హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా స్థలానికి చేరుకున్నారు. సభా ప్రాంగణానికి చేరుకున్న వైసీపీ నాయకులు ముందుగా దివంగతనేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఏపిజె అబ్దుల్ కలాం, ఖాన్సీరామ్, పూలేభాయ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. సభా ప్రాంగణంలో ఉన్న జనసందోహంతో విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయగిరి సమన్వయకర్తగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సాధికార ప్రభుత్వం వైయస్ జగన్మోహన్‌రెడ్డి నుండే కులాలు, మతాలు చూడని సమన్యాయం పెరుగుతుందని తెలిపారు. ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50శాతం నామినేటెడ్ పోస్టులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి పాత్ర చాలా గొప్పదని అందుకు ప్రజలు చూసిన ఆదరణ, అభిమానాలు 8సార్లు ఎలక్షన్లు జరుగగా 6సార్లు గెలిపించి విలువకట్టలేని ఆధరణ చూపారని తెలిపారు. ఇదే ఆధరణ, అభిమానంతో రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ఆయన కోరారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా మాట్లాడుతూ ఉదయగిరిలో సామిజిక సాధికార యాత్రను ఏ రాజకీయ పార్టీ కానీ, ఏ ప్రభుత్వం కానీ చేసిన సంక్షేమ పథకాల గూర్చి ప్రజల వద్దకు వెళ్లలేదని తెలిపారు. ఇప్పటివరకు చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూశారని ఎన్ని కలప్పుడు మాత్రమే గుర్తు చేసుకునే కులాలుగా మిగిలిపోయాయని తెలిపారు. బీసీ ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు ఒక్క బీసీ నాయకుడికైనా పదవి ఇవ్వలేదని అలాంటి చంద్రబాబునాయుడు తన స్వార్థంతో రాజకీయంగా ప్రజలను ఉపయోగించుకున్నారే తప్ప వారి బాగోగుల ఏనాడు ఆలోచించలేదని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చోటు కల్పించారని ఉప ముఖ్యమంత్రులుగా వారికి పట్టం కట్టారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను వివక్ష లేకుండా అవినీతికి తావు లేకుండా అందిస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ మాత్రమేనని తెలిపారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ సామాజిక సాధికార అసలైన నిర్వచనం నేనేనని ఎస్టీనైన నన్ను నెల్లూరు నగర మేయర్‌గా జగనన్న నిలబెట్టారని ఆయన ఆశీస్సులతో నేడు మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా నిలబడుతున్నారని అది ఒక్క జగనన్న మాత్రమే చేయగలడని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా గౌరవంగా బతుకుతున్నారని అది జగనన్న ఇచ్చిన ధైర్యమని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అయిని 35సంవత్సరాల రాజకీయ జీవితం 14సంవత్సరాల ముఖ్యమంత్రిని అని చెప్పుకునే చంద్రబాబునాయుడు ఒక్క బీసీ సభ్యుడికైనా తగిన ప్రాధాన్యత ఏనాడు ఇవ్వలేని అలాంటి రాజకీయాలు చేసినా, చేయకపోయినా ఒకటేనని యద్దేశా చేశారు. మాజీమంత్రి, నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సొమ్ము 371కోట్లు ముఖ్యమంత్రిగా 13చోట్ల సంతకం పెట్టి అడ్డంగా దొరికిపోయిన నిన్ను విచారణ చేసి రిమాండ్‌కు పంపితే న్యాయదేవతను కూడా తప్పు పట్టిన చరిత్ర చంద్రబాబుదని, దత్తపుత్రుడిని అడ్డం పెట్టుకుని వైసీపీపై బురద చల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా మేకపాటి కుటుంబం గురించి మాట్లాడుతూ ఎలాంటి సమయంలోనైనా వైయస్ జగనన్నకు తోడుగా ఉన్న ఏకైక ఎంపీ రాజమోహన్‌రెడ్డి అని గుర్తుచేశారు. ఆయన కుమారుడైన గౌతమ్‌రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ జగనన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాడని గుర్తుచేశారు. చంద్రబాబునాయుడు ఇక మీదట పవన్‌కళ్యాణ్‌కు పక్కన పెట్టుకుని రెచ్చిపోతే వైసీపీ అభిమానులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నానని తెలిపారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ ఎస్సీనైన నన్ను ఉపముఖ్యమంత్రిగా చేసి తన సామాజిక వర్గానికి ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దిన ఘనత వైయస్ జగన్‌దేనని తెలిపారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా మహిళలు భారీగా తరళివచ్చారు.

## అంతా మా ఇష్టం.. సచివాలయ ఉద్యోగుల తీరు..!




**సైదాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి కొన్ని వేల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. అయితే క్షేత్రస్థాయిలో సచివాలయంలో పనిచేసే సిబ్బంది పనితీరు సమయపాలన పాటించకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, దీంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. మమ్మల్ని అడిగే వారు లేరు.. అంతా మా ఇష్టం, మేము విధులకు ఎప్పుడైనా వస్తాం, ఎప్పుడైనా వెళ్తాం అనే విధంగా సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించకుండా ఉదయం 11గంటలు కావస్తున్నా సచివాలయం తలుపులు తెరుచుకోని సంఘటన సైదాపురం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో ఉన్న సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకుండా వారికి నచ్చినట్లు విధులకు వస్తూ ఉదయం 11గంటలు కావస్తున్నా సచివాలయం తలుపులు తెరవని పరిస్థితి సోమవారం నెలకొంది. ఈ సచివాలయం పరిధిలో లింగసముద్రం, తిప్పిరెడ్డిపల్లి, రాగనరామాపురం పంచాయతీలు ఉన్నాయి. ముగ్గురు పంచాయతీ కార్యర్శులు, ఆరు మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వీరు సరిగ్గా విధులకు హాజరు కాకుండా వారికి నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో అంతా మా ఇష్టం మమ్మల్ని అడిగే వారు లేరంటూ వారికి నచ్చినప్పుడు రావడం, వెళ్ళడం జరుగుతుందని, మధ్యాహ్నం 3గంటలకే ఏదొక సాకులు చెప్తూ సచివాలయం నుండి వెళ్లిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. దీంతో వివిధ సమస్యలపై సచివాలయానికి వచ్చే ప్రజలు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. ఓ పక్క ప్రభుత్వం, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ ద్వారా మూడు పూటల హాజరు వేయాలని చెప్తున్నప్పటికి సైదాపురం మండలంలో మాత్రం చాలా చోట్ల అమలు కావడం లేదు. బయోమెట్రిక్ సక్రమంగా పనిచేయక సిగ్నల్స్ అందడం లేదని సాకులు చెప్తూ వారికి ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతి సచివాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రభుత్వం అందించిన యూనిఫాంను తప్పనిసరిగా ధరించాల్సి ఉంది. కాని మండలంలో ఉన్న 19 సచివాలయాల్లో ఎక్కడా సరిగ్గా అమలవుతున్న పరిస్థితులు లేవు. ప్రజలకు అందుబాటులో లేకుండా జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్న సచివాలయ సిబ్బందిపై జిల్లా అధికారులు దృష్టి సారించి సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల వద్దకే వైద్య సేవలందిస్తున్న సియం జగన్మోహన్‌రెడ్డి

**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** ప్రజలందరికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ప్రజల వద్దకే వైద్య సేవలందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి వైకుంఠపురంలోని 35,36,38 వార్డుల్లోని ప్రజలకు సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని వైద్యం కోసం వచ్చిన ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా



వుండాలని ఎక్కడో సుదూర ప్రాంతాలకు వెళ్ళలేక అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఇంటి వద్దకే వైద్యాన్ని ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారి ఆరోగ్యాన్ని బాగు చేసుకోవడానికి ఒక మంచి అవకాశమన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చినపుల్లయ్య, వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, వైద్యులు, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.